# తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం



అల్పాహార వాహనాలను ప్రారంభిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ




ఫైర్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి

## హోంమంత్రి మహమూద్ అలీ

ఉప్పల్, అక్టోబర్ 6 : విద్యాభివృద్ధితోపాటు విద్యార్థులకు పౌష్టికాహార లోపం నివారించేందుకు అల్పాహార పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. ఉప్పల్‌లో శుక్రవారం సీఎం అల్పాహార కార్యక్రమంలో భాగంగా అల్పాహార వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హోంమంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, గ్రేటర్ కమిషనర్ రోనాల్డ్‌రాస్ హాజరైనారు. ఈసందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అల్పాహారం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. దేశంలో మరెక్కడాలేని విధంగా తెలంగాణ ప్రభుత్వం పథకాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం మెనూ అందించనున్నారన్నారు. మన ట్రస్టు నుంచి జిల్లాలో 17 నియోజకవర్గాలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అల్పాహారం సరిగా అందించని పక్షంలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ పథకంలో 27 వేల పాఠశాలలో 23 లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతారన్నారు. ఈకార్యక్రమంలో ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్ పంకజ, ఉప్పల్ డీసీ శ్రీనివాసు, ఉప్పల్ తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రాణాలను ఫణంగాపెట్టి సేవలు అందించే విభాగామే ఫైర్ స్టేషన్**

ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించే విభాగమే అగ్నిమాపక కేంద్రాలని తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. పోలీస్, ఫైర్ విభాగాలకు సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఉప్పల్ భగాయత్‌లో తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల కేంద్రంను శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 కేంద్రాలను వివిధ ప్రాంతాల్లో ఆయా ఎమ్మెల్యేలు, అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హోంమంత్రి మహమూద్ ఆలీ, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఫైర్ సర్వీసెస్ డీజీ వై.నాగిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 24 గంటలు ప్రజల రక్షణ, మేలు కోసం పనిచేసే విభాగాంగా అగ్నిమాపక విభాగం నిలుస్తుందన్నారు. ఎమ్మెల్యే బేతి మాట్లాడుతూ.. భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిచిందన్నారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలలో ఫైర్‌స్టేషన్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, అధికారులతో హోంమంత్రి ఆన్‌లైన్‌లో మాట్లాడారు. అనంతరం వివిధ రకాలుగా అత్యవసర సమయంలో సేవలు అందించే వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లక్ష్మీప్రసాద్, అడిషనల్ డైరెక్టర్ నారాయణరావు, ఆర్ఎఫ్ఓ హరినాథ్‌రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ సుధాకర్‌రావు, మల్కాజిగిరి డీఎఫ్ఓ నాగేశ్వర్‌రావు, ఎల్బీనగర్ ఏడీఎఫ్ఓ శ్రీనయ్య, నేతలు గరిక సుధాకర్, లేతాకుల రఘుపతిరెడ్డి, కాటేపల్లి రవీందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

**నాచారం ఈఎస్ఐలో ఫైర్‌స్టేషన్ ప్రారంభం**

నాచారంలోని ఈఎస్ఐ ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం అగ్నిమాపక కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి చామకూర మల్లారెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యవసర సమయంలో సేవలు అందించేందుకు ప్రభుత్వం ఫైర్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోపాటు, అత్యాధునిక వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ సూపరిండెంట్ కమల, ఆర్ఎంఓ రజ్వాత్, స్వేత, ఫైర్ ఆఫీసర్లు వెంకన్న, మల్లేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌ది గొప్ప సంకల్పం

**ఎమ్మెల్యే బేతి**

ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్‌స్థాయిలో తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని మండల ప్రాథమిక పాఠశాలలో సీఎం అల్పాహార పథకం శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్ పంకజ హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ మానవీయ కోణంలో పేద విద్యార్థులకు సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారన్నారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసు, ఉప్పల్ తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, ఎంఈఓ గంగాధర్, హెచ్ఎం ఆదినారాయణ పాల్గొన్నారు.



విద్యార్థులకు అల్పాహారం తినిపిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

## ఉప్పల్ డివిజన్ ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, అక్టోబర్ 6 : సీఎం కేసీఆర్ నమ్మకాన్ని నిలబెట్టేవిధంగా అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి మీ సహకారం అందించాలని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటానని, వారి సమస్యలను పరిష్కరించడంతోపాటు, వారికి తోడ్పాటు అందిస్తామన్నారు. ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. బీఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు అరిటికాయల భాస్కర్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన బండారి మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి నిరంతరం పనిచేస్తామన్నారు. వంద పడకల ఆసుపత్రికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు, డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి శ్రమిస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను పరిచయం చేస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి, పార్టీ అభ్యర్థిని గెలిపించేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, డివిజన్ అధ్యక్షుడు వేముల సంతోష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మస్కు సుధాకర్,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బీఎల్ఆర్‌కు మద్దతుగా భారీ ర్యాలీ**

బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కాలనీవాసులు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఉప్పల్ కమాన్ నుంచి కేకేఆర్ గార్డెన్ వరకు కొనసాగింది. కారు గుర్తుకు ఓటు వేయాలని, జై కేసీఆర్, జై కేటీఆర్ అంటూ నినాదాలు చేశారు. ర్యాలీలో కాలనీవాసులను పలుకరిస్తూ, అభివాదం చేస్తూ ప్రచార రథంలో ముందుకుసాగారు.

**బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం**

చర్లపల్లి, అక్టోబర్ 6 : ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్ లయన్స్ క్లబ్ భవనంలో ఏఎస్‌రావునగర్ డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానల పనితీరును ప్రజలకు వివరించాలన్నారు. మహిళా సాధికారత కోసం ఆర్థిక తోడ్పాటు, కళ్యాణలక్ష్మి వంటి పథకాలను వివరించాలని కోరారు. వచ్చే ఎన్నికలో ప్రతిపక్ష పార్టీలకు బుద్ధి చెప్పేలా నాయకులు, కార్యకర్తలు పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు కాసం మహిపాల్‌రెడ్డి, కుమార్‌స్వామి, నాయకులు బాల్‌రాజు, శేర్ మణెమ్మ, మురళిపంతులు, లక్ష్మీనారాయణ, శోభారాణి, వెంకటహరి తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం చేయూత

**ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి**



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్

ఉప్పల్, అక్టోబర్ 6 : కాలనీల సమగ్రాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం తగిన చేయూతనందిస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. నాచారం డివిజన్‌లో శుక్రవారం అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతిసాయిజెన్ శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీల్లో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం తగిన నిధులు అందజేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ లింగారావు, నేతలు సాయిజెన్ శేఖర్, ఎర్రం శ్రీనివాస్‌రెడ్డి, మేకల ముత్యంరెడ్డి, భూపాల్‌రెడ్డి, అశ్వత్థామరెడ్డి, కాటేపల్లి రవీందర్‌రెడ్డి, పోగుల వెంకటరమణారెడ్డి, కొరపాక అంజి, విఠల్‌యాదవ్, వేముల మారయ్య, కట్ట బుచ్చన్న, టేకి రాజశేఖర్, ప్రీతిరెడ్డి, వాణి, రాజు, శివకుమార్, రవీందర్‌రెడ్డి, బండ శేఖర్‌రెడ్డి, సుగుణాకర్‌రావు, శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.

## చర్లపల్లి సమగ్రాభివృద్ధికి చర్యలు

**కార్పొరేటర్ బొంతు శ్రీదేవి**



డివిజన్ పరిధిలోని భరత్‌నగర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తదితరులు

చర్లపల్లి, అక్టోబర్ 6 : చర్లపల్లి డివిజన్ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. డివిజన్ పరిధిలోని భరత్‌నగర్‌లో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లో దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. భరత్‌నగర్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, డివిజన్‌లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, సానెం రాజు గౌడ్, కొమ్ము సురేశ్, ధనుంజయ్యగౌడ్, నహీం, శ్రీనివాస్‌నాయక్, నవీన్, సుజాత, నవీన్‌కుమార్, శివ, వెంకట్‌రెడ్డి, సుల్తానా, బాలమణి, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నన్ను గెలిపిస్తే ఐదు ఏండ్లు ప్రజల కోసం పనిచేస్తా

**ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 6 : తనను గెలిపిస్తే ఐదు ఏండ్లు ప్రజల కోసం పనిచేస్తానని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీలో శుక్రవారం రాత్రి రాయలసీమ క్షత్రీయ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తనకు ఉప్పల్ టికెట్ కేటాయించిన వెంటనే రూ.30 కోట్లు అభివృద్ధికి నిధులు తెచ్చానని, 100 పడకల ఆసుపత్రి మంజూరు చేయించినట్లు తెలిపారు. ఓపెన్ జిమ్స్ 25 తెచ్చానని, జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ తాను గెలిచిన వెంటనే తెస్తానని అన్నారు. ప్రభుత్వ కార్యాలయలలో ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని పనులు చేయిస్తానని చెప్పారు. రాయలసీమ క్షత్రీయులు అందరూ తమ ఓటును తనకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు కొత్త రామారావు, శ్రీధర్, సురేశ్, రాయలసీమ క్షత్రీయ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.